



అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

# వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్నారు

## ప్రకృతి కోర్టులో మీకు శిక్ష తప్పదు ఎమ్మెస్ రాజు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

వైసిపి పార్టీ అధినేత జగన్,నాయకులు తిరుమల వెంకటేశ్వర స్వామి తో పెట్టు కొన్నారని ప్రకృతి కోర్టులో మీకు శిక్ష తప్పదని టిటిడి బోర్డు మెంబర్, జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రాజు మండిపడ్డారు. శనివారం పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీలు వైసీపీ వర్గీయులు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్లకార్డులను కాళ్లకు పాదరక్షలు ధరించి పట్టుకొని నినాదాలు చేశారని, ప్రపంచంలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వైసిపి పార్టీ శాసనమండలి సభ్యులు ప్రవర్తించారని గతంలో ఏడుకొండలు లేవు అన్నవాళ్ల కాలగర్భంలో కొట్టుకుపోయారో గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తిరుమలలో కల్తీలడ్డులో మీరు చేసిన తప్పులను సమర్పించుకుంటూ రాష్ట్రంలో ప్రజలు వైసిపి పార్టీకు 11 సీట్లలో కూర్చోబెట్టారన్నారు అది మర్చిపోవదండని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు అదే విధంగా కాళ్లకు పాదరక్షలు వేసుకుని స్వామివారి ఫోటోలను పట్టుకొని హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వైసిపి పార్టీ భవిష్యత్తులో మీ పరిస్థితి ఏమి జరుగుతుందో అని కచ్చితంగా వెంకటేశ్వర స్వామి ఆగ్రహానికి వైసీపీ పార్టీ గురి కావాల్సిందేదని ప్రకృతి కోర్టులో కచ్చితంగా వైసీపీ వాళ్లకు శిక్ష పడుతుందని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో హిందువుల మీద ప్రేమ నటిస్తూ అన్యమత ప్రచారం తిరుమల లో చేయించారని వైసీపీ నాయకులపై ఆయన మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్. జనసేన పార్టీ దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ బాబు. లు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ పి.జగదీష్

## - శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి - రోడ్డు ప్రమాదాల నియంత్రణ - చట్టపరమైన చర్యలు



స్థానిక ఎస్ఐతో స్థానిక సమస్యలను తెలుసుకుంటున్న ఎస్పీ పి.జగదీష్



సీజ్ చేసిన వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ

**ఆత్మకూరు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఆత్మకూరు పోలీసుస్టేషన్‌ను జిల్లా ఎస్పీ పి.జగదీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మొదటగా పోలీసుస్టేషన్ పరిసరాల పరిశుభ్రత,సీసీ కెమెరాల పనితీరు,లాకప్ గది,భద్రత ప్రమాణాలు,సిబ్బంది గదుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు.స్టేషన్ రికార్డుల నిర్వహణ, ఎఫ్ఐఆర్ నమోదు విధానం,పెండింగ్ కేసుల పురోగతి,బీట్ పుస్తకాలు, జనరల్ డైరీ నిర్వహణ పలు అంశాలపై సమగ్రంగా ఆరాదీశారు. పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.మండల పరిధిలోని గ్రామాల వారీగా శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షిస్తూ,సమస్యాత్మక గ్రామాలను గుర్తించి సమన్వయ సమావేశా ద్వారా పరిష్కరించాలని సూచించారు.ప్రజలు ప్రశాంతంగా జీవించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణపై శ్రద్ద వహించాలని, వాహనదారులకు హెల్మెట్,సీట్‌బెల్ట్ వినియోగం,ప్రమాద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల పెరుగుతున్న నేపథ్యంలో గ్రామస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించాలని,మోసపూరిత కాల్స్,ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని సిబ్బందికి తెలిపారు.బాల్యవివాహాల నిర్మూలనకు గ్రామ పెద్దలు,మహిళా స ంఘాల మహిళలతో సమన్వయం పెంచాలని అధికారులకు సూచించారు.మహిళలు,బాలల రక్షణలో భాగంగా ఫోస్కో యాక్ట్ అమలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పోలీసుస్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసిన వాహనాల డిస్పోజల్ ప్రక్రియను వేగవంతం చేయాలని,కోర్టు ఆదేశాల మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పోలీసు స్టేషన్ ప్రజలకు నమ్మకమైన కేంద్రంగా నిలివాలని,ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కారించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ గౌతమ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్

## - జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకం కింద 11,987 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 23.97 ఎం డబ్ల్యూ పి సామర్థ్యంతో ఉచిత సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు మంజూరైనట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ తెలియజేశారు.



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శనివారం కలెక్టర్ అధికారులతో జిల్లా స్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేసే కుటుంబాలకు ఈ అవకాశం ఉందని, హిందూపురం, కదిరి, పుట్టపర్తి డివిజన్లలో సర్వే పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వెండర్లు, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు సమన్వయంతో ఫీజిబిలిటీ క్లియరెన్స్, మీటర్ ఏర్పాటు, సింక్రనైజేషన్ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు విద్యుత్ ఖర్చులను తగ్గించి, ఉచిత సౌర విద్యుత్ అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ సమావేశంలో పథకానికి సంబంధించిన ఎంపానెల్డ్ వెండర్లు, ఏపీ ఎస్పీడీసీఎల్ కు చెందిన సూపరింటెండింగ్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు

# పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ : కలెక్టర్



సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లాలో పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 02 నుండి 13వ తేదీ వరకు 6 కేంద్రాల్లో 9 నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదరు పరీక్షలకు 1244 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పరీక్షలు మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 నుండి 12 గంటల 45 నిమిషాల వరకు 107 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 22303 మంది విద్యార్థులు హాజరవుతారని ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుండి 12:30 వరకు 5 కేంద్రాల్లో 446 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని ఈ పరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య తెలిపారు. ఓపెన్ టెన్త్ పరీక్షలకు జిల్లాలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈ పరీక్షలకు 446 మంది హాజరవుతారని తెలిపారు. విద్యార్థులంతా సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉండకూడదు అని అన్నారు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు పరీక్షా పత్రాలకు తనిఖీ బృందాలకు ఎస్కార్ట్ పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. తపాలా సిబ్బందికి సహకరించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కడా కూడా మాస్కాపింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు సమస్య ఆత్మ కేంద్రాల్లో అదనపు భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు.బిఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ అధికారి చెన్నకేశవ ప్రసాద్ ప్రభుత్వ పరీక్షల జిల్లా కోఆర్డినేటర్ లాజరు తదితరులు హాజరయ్యారు

# రేపటినుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- 64 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు - హాజరుకానున్న 48,146 మంది విద్యార్థులు
- 64 మంది సిఎస్ లు, 64 మంది డిఓలు, 660 మంది ఇన్విజిలెటర్లు రెండు ప్లయింగ్, ఆరు సిట్టింగ్ స్క్వాడ్స్
- ఏర్పాటు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు - విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచన

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఈనెల 23వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు పూర్తి చేశారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 48,146 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అందులో జనరల్ విద్యార్థ విద్యార్థులు 43,979 మంది, ఒకేషనల్ విద్యార్థులు 4167 మంది ఉన్నారు. ఈనెల 23వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 64 పరీక్ష కేంద్రాలను ఎంపిక చేశారు. 64 మంది చీఫ్ సూపరింటెంట్లు, 64 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, 660 మంది ఇన్విజిలెటర్లను నియమించారు. దాదాపు పది రోజుల క్రితమే ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. 18 జోన్ లను ఏర్పాటు చేశారు. 23 పోలీస్ స్టేషన్లలో ప్రశ్నపత్రాలను భద్రపరిచారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలను ఆర్ఐఓ కార్యాలయంలో, కలెక్టరేట్ కార్యాలయంలో, రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యాలయంలో పర్యవేక్షణ చేయనున్నారు. అదేవిధంగా పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ను అరికట్టడానికి రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు. అందులో ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి, రెవిన్యూ శాఖ నుండి ఒక డిప్యూటీ తహసిల్దార్, పోలీస్ శాఖ నుండి ఏఎస్ఐ నుండి ఎస్ఐ స్థాయి ఉన్న ఒక అధికారి ఉంటారు. అలాగే ఆరు సిట్టింగ్ స్క్వాడ్స్ ను కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఇంటర్మీడియట్ జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ ని కూడా ఏర్పాటు చేశారు. ఆ కమిటీకి కన్వీనర్‌గా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ , మెంబర్స్ గా మరో ముగ్గురు ఉంటారు. జిల్లా అబ్జర్వర్‌గా డివిఈవో గురువయ్యశెట్టి వ్యవహరించ నున్నారు. పరీక్షలకు సంబంధించిన సిఎస్, డిఓలకు ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ఈనెల 18న శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర వసతులతో పాటు అవసరమయ్యే మందులతో మెడికల్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గట్టి పోలీసు బందోబస్తు కూడా నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష కేంద్రాలకు దూరంగా ఉన్న విద్యార్థులకు రాకపోకలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారులు తెలిపారు. ఈ పరీక్షలను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖ అధికారులతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- 36మందికి రూ.36.60లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసి లబ్దిదారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ, ఏపీఓ, ఉపాధి హామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించి ఆరా తీశారు. సీసీ రోడ్లు, డ్రైన్లు అలాగే ఉపాధి హామీ కింద సాగుతున్న పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటి వరకు గడువు ఉందన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. అప్పుడే మనం కొత్తగా నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టవచ్చన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో పలు పనులకు సంబంధించి నిధులు కావాలని కోరినట్టు చెప్పారు. త్వరలో అవి కూడా వచ్చే అవకాశం ఉందని.. ప్రస్తుతం జరుగుతున్న వాటిని వేగవంతం చేయాలన్నారు. అంతకముందు ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 36మందికి రూ36.60లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టీడీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. కష్టసమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 19నెలల్లో రూ.8కోట్ల 75లక్షలు సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసీ ద్వారా అందజేసినట్టు తెలిపారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ స్థాయిలో ఎప్పుడూ సాయం అందలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే స్పందిస్తున్నారని నియోజకవర్గ ప్రజల తరుపున ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు

# అన్ని శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దాం

## - సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వివిధ శాఖల అధికారులు



సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

**కదిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 27 నుంచి మార్చి 13వ తేది వరకు 15 రోజులపాటు అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున భక్తులు బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తారని, భక్తులకు ఎలాటి అసౌకర్యాలు కలగకుండా బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన చర్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వివరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు దర్శనభాగ్యం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెండిదండు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిఎస్పి శివనారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఆలయ అర్చకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులే ప్రభుత్వానికి ప్రధాన వెన్నెముక

## -పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలను సత్కరిస్తున్న దృశ్యం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి వెన్నెముక లాంటి వారిని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని పల్లె నివాసంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు లింగ రామ్మోహన్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా ప్రభుత్వ ఎన్జీవో సంఘ ఉద్యోగులు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బాధ్యతగా ప్రజల్లోకి తీసుకెళ్లి అమలు పరచాలని, అందుకు మీరు తగిన పాత్ర పోషించాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేస్తోందన్నారు. పుట్టపర్తి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో ఎన్జీవో భవనం నిర్మాణం చేయుట గురించి ప్రస్తావించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలియజేశారూ. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షుడు జక్కుల మాధవ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ బాబు, అనంతరం జిల్లా సెక్రెటరీ రవికుమార్ , పుట్టపర్తి జిల్లా సెక్రెటరీ ఈశ్వర్ నాయక్ , రెండు జిల్లాల నాయకులు ప్రవీణ్ వంశీ హరికృష్ణ నర్సా రెడ్డి దేవేంద్ర సూర్యనారాయణ మురళి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## -శాస్త్రోక్తంగా కొనసాగిన కంకణధారణ కార్యక్రమం



కంకణధారణ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



గంగనీటి ఊరేగింపు దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో వెలసిన చంద్రమోళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి శనివారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మఠం పీఠాధిపతి జగద్గురు చెన్న బసవ రాజేంద్ర మహాస్వామి, ఉత్తరాధికారి జగద్గురు కరిబసవ రాజేంద్ర మహాస్వామి ఆధ్వర్యంలో మఠం సహాయ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ నేతృత్వంలో జరిగిన కంకణా ధారణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. మఠంలోని చంద్రమోళీశ్వర స్వామి, గవి సిద్దేశ్వర స్వామి, తొలి పీఠాధిపతి జగద్గురు కరిబసవ రాజేంద్ర మహాస్వామి జీవ సమాధికు ప్రత్యేక పూజల అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ గజలక్ష్మి వెంటరాగా మఠం ఆవరణంలోని నీటి ట్యాంకు వద్ద పూజలు నిర్వహించి కంకణాలు కట్టుకొని గంగ నీటిని ఊరేగింపుగా కంకణం మండపానికి చేర్చారు. అంతకు మునుపు నాగుల పుట్ట వద్ద పూజలు నిర్వహించి అక్కడి నుంచి మట్టిని సేకరించి కంకణ మండపంలోని కుండలలో సేకరించిన మట్టిని పోసి అందులో నవధాన్యాల విత్తనాలు వేసి పూజలు నిర్వహించి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో గవిమఠం అర్చకులు విరుపాక్షి స్వామి, అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు, పోలీస్ కమ్యూనికేషన్స్ ఎస్సై పాటిల్ రాజశేఖర్, వీరశైవ సంక్షేమ సంఘం కార్యదర్శి పాటిల్ నిరంజన్ గౌడ్, ఇతర పెద్దలు, మఠం సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె అశ్రితకు యూత్ ఐకాన్ అవార్డు

## -మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందుకున్న అశ్రిత

**అనంతపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**




మాజీ ఉపరాష్ట్రపతి చేతులు మీదుగా ఐకాన్ అవార్డు అందుకుంటున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె అశ్రిత

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత యూత్ ఐకాన్ అవార్డును మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతులు మీదుగా అందుకున్నారు. శని వారం విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో పొట్లూరు హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పి-4 విధానంలో 25 కుటుంబాలను దత్తత తీసుకున్నందుకు ఈ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో ఏపి సాంస్కృతిక శాఖ చైర్మన్ గుమ్మడి గోపాల క్రిష్ణ, నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలక్రిష్ణ, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నర్సింశెట్టి ఉమామహేశ్వర్‌రావు, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 21-02-2026 PM 10:39 Page 1



## పానకాలు తరలింపు కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు



పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కళాశాలతో స్వామివారికి పానకాలు తీసుకెళ్తున్న మహిళలు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి శ్రీ షష్ఠ మధ్యానేశ్వర స్వామికి భక్తులు నవంర్పించు పానకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన భక్తులు రాయదుర్గం మండలం 74 ఉడేగోళం లో వెలసిన మద్యానేశ్వరస్వామికి వాల్మీకి సామాజికవర్గం సోదరులు పానకాలు సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఏటా నిర్వహించే ఈ కార్యక్రమంకు వారి ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆ సామాజికవర్గం సహోదరులు శివరాత్రి అనంతరం స్వామివారి ఉత్సవాలు సందర్భంగా స్వామివారికి పానకాలు సమర్పించడం పూర్వీకుల నుండి ఈ సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఎద్దుల బండ్లను అలంకరించి స్వామివారికి సమర్పించే పానుకాలను ఎద్దుల బండిలో ఎక్కించి మహిళలు కళాశాలు, డప్పులతో ఊరేగింపుగా కదులుతూ స్వామి వారి ఆలయంకు తరిలారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న స్వామివారికి పానకాలు సమర్పణ కార్యక్రమం చేసి ఆ భగవంతుడు ఆశీస్సులు పొందడం భక్తుల ఉత్తమ మార్గానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఎలాంటి కల్మషం లేని భక్తితో మానవులు ఆ భగవంతుని కృపకు పాత్రులు అయితే భగవంతుడు కర్మ ఫలాలను సిద్ధింప చేస్తారని ఈ విషయం అందరూ దృష్టిలో ఉంచుకొని దైవ భక్తుల భక్తితో కొనసాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, ఆ సేవా సమితి యువత నరేంద్ర, సాఫ్ట్వేర్ ఇంజనీర్ పవన్ కుమార్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ లోహిత్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శివన్న, శ్రీరాములు, నాగరాజు, చిన్నా, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాప్ లో తనిఖీలు

కనేకల్లు ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



బ్రాందీ షాప్‌ని తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

కనేకల్ మండలం కేంద్రంలోని గల మద్యం షాపునీ ప్రొఫెషనల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య శనివారం తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా 180 ఎంఎల్ బ్రాందీ బాటిలను కెమికల్ టెస్ట్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిటెండెంట్ శ్రీరామ్ సిఐ ఉమాబాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంపై బీజేపీ దాడి ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి

**కళ్యాణదుర్గం కాంగ్రెస్ నాయకుడు గొల్ల బొజ్జప్ప తీవ్ర విమర్శ**

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్ల బొజ్జప్ప

అనంతపురం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై భారతీయ జనతా పార్టీ నాయకులు, యువమోర్చా కార్య కర్తలు దాడి చేయడం అమానుషమని, పూర్తిగా అప్రజాస్వామిక చర్యగా పరిగణించాల్సిన ఘటనని కళ్యాణదుర్గం కాంగ్రెస్‌పార్టీనాయకుడు బొజ్జప్ప తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఢిల్లీలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించిన ఆందోళనలను భరించలేక, కక్షసాధింపు చర్యగా బీజేపీ నాయకులు అనంతపురంలోని కాంగ్రెస్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని ఆరోపించా రు. ఇది ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, నిరసనలు తెలపడం రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాక బాధ్యత కూడా అని బొజ్జప్ప స్పష్టం చేశారు. అధికార పీఠంపై ఉన్న బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం దాడులు చేయడం దురదృష్టకరమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే బీజేపీ నాయకులు, యువమోర్చా కార్యకర్తలు కాంగ్రెస్ కార్యాలయంపై దాడులు చేయడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి విధ్వంసానికి పాల్పడిన బీజేపీ నాయకులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ తట్టుకోదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని బొజ్జప్ప హెచ్చరించారు.

## కర్ణాటక మద్యం ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం ఎస్ఐ.సుమన్

శెట్టూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న అయ్యగార్లపల్లి గ్రామం వద్దగల చెక్ పోస్ట్ వద్ద తిప్పనపల్లి గ్రామానికి చెందిన బోయ మణిఖంట శనివారం తమ ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తుండగా యస్ఐ.సుమన్ కు ఉన్న సమాచారం మేరకు తమ సిబ్బందితో పాటు ఆవ్యక్తిని పట్టుకొని12కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు యస్ఐ.సుమన్ తెలిపారు.

## ఐదుమంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**నాలుగు ద్విచక్ర వాహనాలు 8,150 రూపాయలు నగదు స్వాధీనం**

శెట్టూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలపరిధిలోని చిన్నంపల్లి గ్రామ పొలాలలో పేకాట ఆడుతున్న ఐదు మంది వ్యక్తులను యస్ఐ సుమన్ తమ సిబ్బందితో పేకాట స్థావ్వరపై దాడి చేసి వారిని పట్టుకుని వారి వద్ద నుండి రూ 8150/. నగదు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు యస్ఐ.సుమన్ తెలిపారు.

## 50శాతం సబ్సిడీతో ఫ్రూట్ కవర్లను సద్వినియోగం చేసుకోండి

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



హార్టికల్చర్ అధికారి కృష్ణ తేజ

ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే వివిధ పంటలకు 50శాతం రాయితీని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి, కృషతేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఉద్యాన శాఖ పరిధిలోని కళ్యాణదుర్గం డివిజన్ లోని బ్రహ్మసముద్రం మండలంలో అధికంగా మామిడి పంట ఉన్నందున మామిడి పంటను రక్షించుకోవడానికి మామిడి ఫ్రూట్ కవర్స్ ను ఉద్యాన శాఖ 50 రాయితీతో ఫ్రూట్ కవర్స్ అందిస్తోందని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మామిడి ఫ్రూట్ కవర్లు వాడడం వలన మామిడి పండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడిని ఇవ్వడమే కాకుండా మంగు మచ్చలు, తేనె మంచు పురుగు ముట్టడిని నివారించి నాణ్యమైన పండ్ల దిగుబడికి తోడ్పడుతుంది పిందె దశలో లేదా నిమ్మకాయ లేదా కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నప్పుడు మంచి పిందెలను సంచిలో పెట్టి మూడు సెంటీమీటర్ల పైగా ఉండే తీగను గాలి చొర పడకుండా కట్టాలి ఇలా చేయడం వలన అధిక సూర్య రష్మి నుంచి కాపాడుకోవడమే కాక వడగండ్ల వాన నుండి కాపాడుతుంది అలాగే కాయ పరిమాణాన్ని పెంచుతూ దాని యొక్క సహజ రంగును కోల్పోకుండా కాపాడుతుంది తక్కువ కాలంలోనే పెరుగుదల సామర్థ్యాన్ని పెంచుతుంది కనుక ప్రతి మామిడి మామిడి రైతు సద్వినియోగం చేసుకుంటూ ఒక హెక్టారుకి 15000/ సబ్సిడీని పొందవచ్చునని తెలిపారు. ఆర్కే వి వై క్రింద వీడ్ మ్యాట్స్,బ్రష్ కట్టర్స్, పవర్ విడర్లు,పవర్ టిల్లర్లు 4050 రాయితీతో ఉద్యానశాఖ అందిస్తున్నారు. మొదటి అరటి పంట సాగు చేస్తున్న రైతులు బనానా బంచ్ కవర్స్ తొడిగినందుకు కూడా 50 రాయితీ ప్రభుత్వం అందిస్తుందని కనుక ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మరొకసారి కోరడం జరిగింది.

## ఆర్డీటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయండి

గుమ్మఘట్ట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి

ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ ఆఫీసియల్‌లెటర్ కేంద్రంనుండి ఇప్పించండి అని, రాష్ట్ర ఉత్తమ సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆర్ డిటి ఫాదర్‌ఫెర్రర్ గత 50సంవత్సరాల నుండి ప్రజలకు చేసిన సేవలు గొప్పవని వారి ట్రస్ట్ సేవలకు అంతరాయం కలుగుకు డా నిధులు రావడానికి అవసరమయ్యే ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ కేంద్రహోమ్ మినిస్టర్ అమిత్‌షాతో మాట్లాడి ఒప్పించి మంత్రి లోకేష్ కృషి చేశారు దానికి కృతజ్ఞతలు. అయితే కేంద్రప్రభుత్వంనుండి అధికారికంగా రావాల్సిన రెన్యూవల్ ఉత్తర్వులు త్వరగా వచ్చేలా చూడాలి అని అనంత ప్రజల గొంతుకగా మేము, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శాసన సభ సమావేశాల్లో ముఖ్య మంత్రిని కలసి కోరగా ఢిల్లీ పెద్దల తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తాము అని ముఖ్య మంత్రి భరోసా ఇవ్వడం మంచిది అని ప్రజా సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు.వెంటనే స్పందించి అది కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు,

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

బెలుగుప్ప, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

బెళుగుప్ప మండలం దుద్దేకుంట గ్రామనికి చెందిన మహిళ శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2.00 గంటల సమయంలో గంగవరం గ్రామానికి వ్యవసాయ పరికరాలు తీసుకోవడానికి వెళ్లింది. అనంతరం తిరిగి స్వగ్రామం దుద్దెకుంట గ్రామానికి వెళ్ళడానికి బస్ స్టాండ్‌లో బస్సుకోసం వేచి చూస్తుండగా అదే సమయంలో దుద్దెకుంట గ్రామానికి చెందిన రుద్ర, సురేష్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికి వచ్చి దుద్దెకుంటకు వెళ్తున్నాము బైక్‌లో డ్రాప్ చేస్తాము అని చెప్పి, ఫిర్యాది మహిళను బైక్‌లోఎక్కుంచుకొని గంగవరం దాటిన తరువాత తమ కోరిక తీర్చమని అసభ్యంగా ప్రవర్తించిన్నారు. దీంతో ఆ మహిళ ఈ విషయాలను పోలీకులకు పిర్యాదు చేయగా మేరకు కేసు నమోదు చేశారు.

## ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి - డిఎస్పీ నర్సింగప్ప



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న డిఎస్పీ

గుడిబండ ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ను డిఎస్పీ నర్సింగప్ప ఆకస్మికంగా సందర్శించారు. ఆయన పోలీసుసిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నేరాలకు పాల్పడకుండా చట్టాలను గౌరవించాలని కోరారు. ముఖ్యంగా యువత రోడ్డునియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మట్కా,జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా మట్కా, జూదం నిర్వహిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అలాగే పెండింగ్ కేసుల పరిష్కారం, రాత్రి వేళల్లో పహారా,ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే అంశాలపై నాలుగు మండలాల ఎస్ఐ లతో చర్చించారు. ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ కోరారు. ఆయన వెంట సిఐ రాజ్ కుమార్, ఎస్ఐ లు రాజ్ కుళ్ళాయప్ప,గౌతమి, శోభారాణి,వలిబాషా, ఎఎస్సైలు రమణ,చంద్రశేఖర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకుడు

**దొరికిన వస్తువులు, నగదు యజమానికి అందజేసిన జ్ఞానదీప్**

తాడిమర్రి ఫిబ్రవరి 21 ( ప్రభాత వార్త)



పోగొట్టుకున్న వస్తువులను అందజేస్తున్న యువకుడు జ్ఞానదీప్

మండల పరిధిలో విశాలాంధ్ర విలేఖరి ఓబుళపతి కుమారుడు మనోజ్ కుమార్ పిన్నదరి గ్రామం నుండి అనంతపురం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా తమ జేబులోని పరుసు మాల్యవంతం సమీపంలో రోడ్డు పక్కన పడిపోయింది. అదేసమయంలో తమ పొలం వద్ద నుండి గంటాపురాని కి వెళుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ముసుగు మల్లికార్జున కుమారుడు జ్ఞాన దీప్ పరుసు రోడ్డు పక్కన పడిఉండడాన్ని గమనించారు. ఆ పర్సులో ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఏటీఎం కార్డు, తో పాటు సుమారు 11 వేల రూపాయలు నగదు ఉండడాన్ని గమనించి పోగొట్టుకున్న వ్యక్తులకు అప్పగించేందుకు చుట్టుపక్కల వెతికారు. ఆ ప్రదేశంలో ఎవరు కనిపించకపోవడంతో ఆధార్ కార్డు లో ఉన్న చిరునామా పిన్నదరి గ్రామానికి చెందిన ఓబుళపతి కుమారుడు మనోజ్ కుమార్ దని తెలుసుకుని పిన్నదరి గ్రామానికి వెళ్ళిన యువకుడు ఇంటికి వెళ్లి డాక్యుమెంట్లను,నగదును తన తండ్రి విశాలాంధ్ర రిపోర్టర్ ఓబులపతి కి అందజేశారు. దొరికిన సొమ్ముతో జల్సాలు చేసుకునే ఈ రోజుల్లో తమకు దొరికిన సొమ్మును యజమానికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు. జ్ఞాన దీప్ ను గ్రామస్తులు, ప్రజలు ప్రశంసించారు.

## తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైకాపా నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి



మాట్లాడుతున్న కూటమి నాయకులు

చిలమత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలకు వైకాపా నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కూటమి నాయకులు సూచించారు. తిరుమల లడ్డు కల్తీపై వైఎస్ఆర్‌సిపి చేస్తున్న అవాస్తవాలు, అబద్ధ ప్రచారాలు, నిన్న శాసన మండలిలో వైఎస్ఆర్‌సిపి ఎంఎల్‌సిలు చెప్పులేసుకొని దేవుడి పటాలను పట్టుకొని పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశించడాన్ని నిరసిస్తూ ప్రతిపక్షానికి మంచి బుద్ధిని ప్రసాదించమని శనివారం చిలమత్తూరులోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కూటమి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూదేవుళ్లపై ప్రతిపక్ష నాయకుల అహంకారపూరిత వైఖరిని ఖండించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ హిందూ దేవుళ్ళను రాజకీయాలకు వాడుకునే సంస్కారాన్ని వీడాలన్నారు. ఆదేవదేవుడితో పెట్టుకుంటే పుట్టగతులు లేకుండా పోతాయని హెచ్చరించారు. వైసిపి నాయకులు హిందువుల మనోభావాలతో ఆడుకోవడం ఇకనైనా ఆపాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ శ్రీనివాస్, జనసేన కన్వీనర్ ప్రవీణ్, అశ్వర్థప్ప, లక్ష్మినారాయణయాదవ్, రమణ, శ్రీదేవి, ముద్దన్న, గంగప్ప, బయపరెడ్డి, వేమనారాయణ, చెన్నమ్మ, విశ్వనాథరెడ్డి, భాస్కర్, మంజునాథ్, చంద్ర, కృష్ణమూర్తి, నారాయణస్వామి, మూర్తి, వెంకటేష్, నాగరాజు, శ్రీరామిరెడ్డి, లక్ష్మినారాయణ, రాజేష్, శ్రీనివాసులు, సురేష్, సతీష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాలు చురుగ్గా వ్యవహరించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా సంఘాలు మరింత చురుకుగా వ్యవహరించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ అనుబంధ ప్రజా సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ అధ్యక్షత వహించగా పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చెన్నారాయుడు, జిల్లా నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.కేశవరెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు , చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ విధానాలవల్ల సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంక్షేమ పథకాల అమలులో లోపాలు వంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ప్రతి మండలంలో ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేసి, అవసరమైతే ఆందోళనలు నిర్వహించాలని తెలిపారు. పారదర్శకత్వంతో సామూహిక కార్యక్రమాలు చేపట్టి, ప్రజల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సమస్య పరిష్కారానికి నోచుకోలేదని, అనేక భూ సమస్యలు ఉన్నాయని, కనీసం మద్దతు ధర అందక రైతులు, కార్మికులు, మహిళలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వీరి యొక్క సమస్యలను గుర్తించి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుల్తాన్, నాగేంద్ర, వజ్రకరూరు కార్యదర్శి అషేన్ భాష, ఉరవకొండ కార్యదర్శి మోహన్, పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్, ప్రజా సంఘాల నాయకులు పెరుగు సంగప్ప, బసవరాజు, నారాయణమ్మ, రమణ, మంచినీళ్ల ప్రసాద్, విద్యార్థి సంఘం నాయకులు చందు, నూర్జహాన్, వనజాక్షి, మలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ రూమ్‌లో టీచింగ్... ప్లే గ్రౌండ్‌లో బ్యాటింగ్

**- క్రికెట్‌లో ప్రతిభ చూపిన అశోక్‌కు పాలసముద్రం హైస్కూల్ ఆవరణలో ఘన సన్మానం**



క్రీడాకారున్ని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

గోరంట్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

మండలంలోని పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశం అనంతరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్, కాంప్లెక్స్ చైర్మన్, ఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు ఆధ్వర్యంలో నీలం అశోక్‌ను ఉపాధ్యాయుల సమక్షంలో శనివారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్‌లో రాష్ట్ర విజేతగా నిలిచిన శ్రీసత్యసాయి జిల్లా క్రికెట్ జట్టు సభ్యుడుగా ఉండటం అందులోనూ అన్ని మ్యాచ్‌ల్లో రాణించి క్రియాశీలమైన ఆటతీరును ప్రదర్శించడం మన మండల విద్యాశాఖకు గర్వకారణమన్నారు. మండల ఉపాధ్యాయులందరూ ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించి క్రీడలపట్ల ఆసక్తి పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిసిపిఎస్ఈఏ మండల అధ్యక్షులు నాగేంద్ర, ఆర్థిక ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, గురుచైతన్య ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ఏపిటిఎఫ్ జిల్లా ఆడిటర్ సూర్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు స్వర్ణతేజ, తేజస్విని, మహిత, నాగలీల, రమణమ్మ, సునంద, సంప్రీతిబాయి, జయచంద్రనాయక్, శ్రీరామ్‌నాయక్, సత్యనారాయణరెడ్డి, శివయ్య, వెంకటేష్, విజయచంద్రారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చౌడిరెడ్డి, సిరాజ్, లక్ష్మీపతిరెడ్డి, మిథున్, శ్రీనివాసులు, వెంకటరెడ్డి, వెంకటరమణ, విఠల్‌ప్రకాష్, మంజూర్ ఇలాహి, సిఆర్‌పిలు నారాయణప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జై కిసాన్ అక్షయ పాత్ర ప్రదర్శన క్షేత్రంను సందర్శించిన డీఏఈఎస్ఐ బృందం

**బహుళ పొరల వ్యవసాయాన్ని వివరించిన జై కిసాన్ ఫౌండేషన్ చైర్మన్ నాగమల్లి ఓబులేష్**



అక్షయపాత్ర నమూనా ప్రదర్శన క్షేత్రం సందర్శనకు వచ్చిన డీఏఈఎస్ఐ బృందం

ఉరవకొండ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని రాయంపల్లి రోడ్డులో గల "జై కిసాన్ అక్షయపాత్ర" నమూనా ప్రదర్శన క్షేత్రం శిక్షణా కేంద్రాన్ని శనివారం డీఏఈఎస్ఐ శిక్షణ డీలర్ల బృందం సందర్శించింది. డీఏఈఎస్ఐ కోఆర్డినేటర్ ఆదినారాయణ నేతృత్వంలోని ఇన్‌పుట్ డీలర్ల బృందానికి క్షేత్రంలోని ఒకే నేలపై 5 రకాల పంటలు, బహుళ పొరల సాగు వారిని ఆశ్చర్యపరిచింది. తక్కువ స్థలంలో, తక్కువ నీటితో, ఒకే సమయంలో ఐదు రకాల పంటలను



సాగు పద్ధతులను వివరిస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

సాగు చేసే విధానాన్ని డీలర్లు ఆసక్తిగా పరిశీలించారు. బహుళ పొరల సాగులో మొదటి పొరలో అల్లం, పసుపు, వెల్లుల్లి, బంగాళదుంప వంటి దుంప జాతులు. రెండవ పొరలో తోటకూర, పాలకూర, కొత్తిమీర, మెంతికూర, గోంగూర వంటి ఆకుకూరలు, మూడవ పొరలో పచ్చిమిర్చి, వంగ, టమోటా వంటి కూరగాయలు, నాలుగవ పొరలో బొప్పాయి, మునగ ,వంటి ఎత్తైన పంటలు, ఐదవ పొరలో కాకర, బీర వంటి తీగ జాతి కూరగాయల సాగు చేయడం జరుగుతోందని జై కిసాన్ ఫౌండేషన్ చైర్మన్ నాగమల్లి ఓబులేష్ వారికి వివరించారు.అక్షయపాత్ర నమూనాలో రైతుకు ప్రతి నెలా ఏదో ఒక పంట ద్వారా ఆదాయం లభిస్తుందని తెలిపారు. డీఏఈఎస్ఐ కోఆర్డినేటర్ ఆదినారాయణ మాట్లాడుతూ సాధారణ వ్యవసాయంలో ఒకే పంట వేసి నష్టపోయే కంటే, ఇలాంటి బహుళ పొరల సాగువల్ల రైతుకు రిస్క్ తగ్గుతుందన్నారు. ఎగువ పొరల్లో ఉండే బొప్పాయి వంటి చెట్ల నీడ వల్ల కింది పొరల్లో ఉన్న అల్లం, ఆకుకూరలకు ఎండ తీవ్రత తగ్గడమే కాకుండా, నీటి ఆవిరి కాకుండా 70 శాతం నీరు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు లావణ్య, చరణ్ పాల్గొన్నారు.

## మద్యం వ్యవహారంలో ఘర్షణ

**-ఏడుగురికి గాయాలు**

గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త



వ్యక్తి గాయపడిన దృశ్యం

మండలంలోని జక్కలచెరువు గ్రామంలో మద్యం వ్యవహారంలో ఇరువర్గాల నడుమ ఘర్షణ జరగటంతో ఏడుగురు గాయాల పాలయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి శుక్రవారం తొండపాడు గ్రామంలో ఓ వివాహానికి జిల్లా కేంద్రం సమీపంలోని బుక్కరాయసముద్రం, అనంతపురము చెందిన పలువురు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున రెండు గంటలకు జక్కలచెరువులో హోటల్ నిర్వాహకుడు ఆదినారాయణ వద్ద బీర్లు, మద్యం కొనుగోలు చేశారు. కవర్ ఇవ్వకపోవడంతో వివాదం నెలకొంది. అయితే మద్యం కోసం హోటల్ నిర్వాహకుడు భార్య పట్ల అనుచితంగా ప్రవర్తించాడని మరొక వర్గం వాదన. వివాదం కాస్త తీవ్రం కావడంతో ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. ఈ సంఘటనలో బుక్కరాయసముద్రంకు చెందిన సాయితేజ, వినయ్‌కుమార్, కార్తీక్‌తో పాటు మరో నలుగురు గాయాలపాలయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ రామారావు తెలిపారు.

## నేడు టౌన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం



టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్

గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పట్టణంలోని వసుధాఫంక్షన్‌హాల్‌లో ఆదివారం దిగుత్తి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్ తెలిపారు. ఈ సమావేశానికి బ్యాంకు డైరెక్టర్లు, సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. సమావేశంలో బ్యాంకు ప్రగతి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు.

## పప్పుశనగ పంటకు మద్దతు ధర రూ.5,875

**- ఏడిఏ వెంకటరాముడు**

గుత్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

పప్పుశనగ సాగు చేసిన రైతాంగానికి చేయూతగా ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందని గుత్తి వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్వింటాలుకు మద్దతు ధర 5,875 రూపాయలుగా నిర్ణయించిందని, ఏపి మార్క్‌ఫెడ్ కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. తేమ 14 శాతం ఉండాలన్నారు. డివిజన్ పరిధిలో పప్పుశనగ సాగు చేసిన రైతులు తమ మండలాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## 2వవార్డు పకీరప్ప కాలనీలో ఉచిత వైద్యశిబిరం

గుంతకల్లు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనల మేరకు శనివారం సాయికృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ గ్రంధి నాగ వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని 2వవార్డు పకీరప్ప కాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 200 మందికిపైగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. డాక్టర్ నాగ వెంకటేష్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఏడాదికి కనీసం రెండుసార్లు షుగర్, బీపీ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని కోరారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, నారా లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ సాయిప్రసాద్, నాగేంద్రనాథ్, టిడిపి నాయకులు రామ్మోహన్, మహేష్, సావిత్రి, సరస్వతి, పాల్గొన్నారు.




వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ నాగ వెంకటేష్

## ఆర్టీసిలో సూపర్‌వైజర్స్ అసోసియేషన్ వార్సిక డైరీని ఆవిష్కరించిన శ్రీలక్ష్మి



వార్షికోత్సవ డైరీని ఆవిష్కరిస్తున్న ప్రజా రవాణాధికారి శ్రీలక్ష్మి, పాల్గొన్న సూపర్‌వైజర్లు

**అనంతపురం ఫిబ్రవరి21 ప్రభాతవార్త**

సూపర్ వైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక డైరీని ప్రజా రవాణా అధికారి(ఆర్టీసి) శ్రీలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి వారధిగా వ్యహరిస్తున్న సూపర్‌వైజర్లకు ఈ డైరీ అమలు చేయడం ఎంతో ఉపయోగకరంగా వుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి చీఫ్ మెకానికల్ ఇంజనీర్ పి.రమేష్‌బాబు, పర్సనల్ అధికారి చంద్రాయుడు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి లక్ష్మిదేవి, లీగల్ అడ్వయిజర్ చంద్రశేఖర్, ఏటిఎం (సి) మోతిలాల్, సూపర్‌వైజర్ అసోసియేషన్ సభ్యులు ఎం.నాగార్జున, ఎం.సాయిప్రసాద్, బి.నారాయణస్వామి, ఎస్టీఐ డి.ఆర్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జరిగిన గొడవపై ఉన్నతాధికారుల విచారణ

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ఎన్‌పికుంట ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆనంద్, నాగలక్ష్మి మూడు రోజుల క్రితం జరిగిన గొడవపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి నివేదిక అందజేయాలని జిల్లా స్థాయి అధికారులు ఆదేశించినట్లు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ నాగేంద్రరాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఎన్‌పికుంట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి సిహెచ్ఓ ఇరువురి మద్య జరిగిన ఆరోగ్య కేంద్రంలో ఉన్న సిబ్బందితో ఆరా తీశారు. జరిగిన గొడవపై నివేదిక అధికారులకు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఆరగ్యోకేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం చేస్తూ, సమయపాలన పాటించడం లేదని మా దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో పని తీరు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా.ఓం మహేశ్వర్, మారుతి, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## బెస్త సేవా సంఘం రాప్తాడు నియోజకవర్గం కమిటీ సమావేశం



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో**

బెస్త సేవా సంఘం రాప్తాడు నియోజకవర్గం కమిటీ సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం గ్రామాల నుంచి 20 మంది సభ్యులు హాజరు కాగా, కమిటీలు గత మూడు సంవత్సరములలో నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు, శివశంకర్ ఎస్కేయు తిమ్మరాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శంకరయ్య (సిండికేట్ నగర్) ట్రెజరర్ గాయత్రీ దేవి, ఉపాధ్యక్షులు బెస్త ఓబిలేసు, పేరూరు శ్రీరాములు (చంద్రబాబు కొట్టాలు), బెస్త చంద్రశేఖర్ (కళ్యాణదుర్గం రోడ్డు) తీ.వెంకటేష్, ఆదర్శనగర్ కార్యదర్శులు రామాంజనేయులు (కళ్యాణదుర్గం రోడ్డు), రవికుమార్ (కళ్యాణ్ దుర్గం రోడ్డు) వెంకట్ నారాయణ (ఆదర్శనగర్), బి.రామలక్ష్మి (ఆదర్శనగర్), బి.అశ్విని (ఆదర్శనగర్), బి.నాగమణి (ఆదర్శనగర్) సమావేశంలో గతంలో రాప్తాడు నియోజకవర్గ నుండి ప్రాతినిత్యం ఉన్న జిల్లా కమిటీ సభ్యులను చేర్పులు మార్పులు చేసి, నూతనంగా 5 మందిని జిల్లా కమిటీకి ఎంపిక చేశారు. సభ్యత్వం జిల్లా మహాసభ లోపల పూర్తి చేసి, రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న బెస్త కుటుంబాలన్నింటిని ప్రత్యక్షంగా కలవాలని తీర్మానించడం అయినది. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కేవి రమణ, ఉపాధ్యక్షులు, గంగప్ప, ట్రెజరర్ నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ పాల్గొన్నారు.

## ఎస్వి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా వేడుకలు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

స్థానిక అనంతపురం ఎ.స్వి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్ రెడ్డి తెలుగు భాష ప్రత్యేకత గురించి వాటి విషయాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భాష అనగా తరతరాలుగా ఉమ్మడిగా జీవిస్తున్న మనుషుల పని, ఒకే భాష మాట్లాడే వారు గత కొన్ని వేల సంవత్సరాలుగా కలిసి జీవిస్తున్నామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఈ మురళీధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు జి. రాకేష్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, సంస్కృత అధ్యాపకులు డాక్టర్ ఎ.అదెప్ప, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల సాహిత్యంలో బహుమతి ప్రధానం చేశారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమం




స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు, ఎస్ఎస్‌బిఎన్ స్కూల్‌లో స్వచ్ఛాంధ్ర దినోత్సవం-జీరో లిట్టర్ అవగాహన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ, తడి-పొడి చెత్త వేరు చేసే విధానం, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత, జీరో లిట్టర్ అలవాట్ల అవసరం వంటి అంశాలపై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా చెత్త రహిత సమాజ నిర్మాణ దిశగా మరో ముందడుగు వేసినట్లైందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.ఎం.బాబా ఫక్రుద్దీన్, కె.భార్గవి తెలిపారు.

## చెత్తకు సరుకులతో పరిశుభ్రతకు కొత్త అడుగు

- శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు



స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

**శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చెత్తకు సరుకులతో పరిశుభ్రతకు కొత్త అడుగు పడుతుందని శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ఎంపిడిఓ భాస్కర్‌తో కలిసి శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్తకు సరుకులు అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ ఇనుప వ్యర్థాలు, పాత పుస్తకాలు, అట్టపెట్టెలు, బాటిల్స్, స్టీల్, అల్యుమినియం, పున:వినియోగ వ్యర్థాలను ప్రజలకు అందజేసి వాటికి బదులుగా ఉపయోగకరమైన వస్తువులు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. స్వచ్ఛ రథం ద్వారా మండల వ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతోపాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేందుకు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనిల్‌కుమార్ యాదవ్, శింగనమల ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, పరుశురామ్, సి.వెంకటేష్, చలమయ్య, మునీంద్ర, సురేష్, నారాయణస్వామి, నాగముని, రాజాబాబు, బండమీదపల్లి చెంద్రాయుడు, శంకర్, దాసరి గంగాధర్, రంగస్వామి, నవీన్, శీన, చిన్న జలాలపురం సుధాకర్, నరేష్, దాల్ వీరనారాయణ, మల్లి, సురేష్, మహేష్, సత్యనారాయణ, మసూద్‌వలి, జడేజా, ఫక్రుద్దీన్, వెంకటరాముడు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు సహకార సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామ గౌని జయప్రకాష్ గౌడ్

**కూడేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

సహకార సొసైటీ బ్యాంక్ సంఘం, చైర్మన్లను, కమిటీ సభ్యులను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కూడేరు సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ జయప్రకాష్ గౌడ్, ముద్దలాపురం సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ జెన్నే నారాయణస్వామి విలేకరులతో మాట్లాడుతూ.. సొసైటీ బ్యాంక్ చైర్మన్‌గా ఈ అవకాశం కల్పించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు, తెదేపా సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం ప్రజలు శ్రేయస్సు కోసం పెద్దల ఆశీర్వాదంతో, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సహాయ సహకారాలతో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా శ్రేయస్సు కొరకు కష్టపడతామని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కుడేరు మండల సొసైటీ కమిటీ సభ్యులుగా కరుట్లపల్లి రాళ్లపల్లి రాజేశ్వరి, కమ్మూరు ఎర్రి స్వామి. ముదులాపురం సొసైటీ కమిటీ సభ్యులుగా కలగళ్ల బోయ ఈశ్వరయ్య, అంతర గంగా కురుబ జయమ్మ ఎన్నికైనట్లు వారు తెలియజేశారు. పయ్యావుల సోదరులకు జీవితాంతం రుణపడి ఉంటామని వారు విలేకరులకు తెలియజేశారు..

## సమస్యలపై ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన ఎంఆర్పీ ఎస్ నాయకులు

**కూడేరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కరట్లపల్లి గ్రామంలో గత నాలుగు రోజులుగా త్రాగునీటి సమస్యతో ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తాగునీటి సమస్యను తీర్చాలని ఎంపీడీవో కుల్లాయి స్వామికి శనివారం సమస్యలపై నితిపత్రం అందజేసినట్లు నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి తగనైన వారిని పనులకు పిలుస్తున్నారని.ఉపాధి హామీ పథకంలో భారీగా అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయని, గ్రామస్థాయిలో ఎటువంటి సమాచారం లేకుండా వారి సొంత నిర్ణయాలతో పనులు నిర్ణయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు.కరుట్లపల్లి ఎస్సీ కాలనీ నందు . 25 సంవత్సరాలక్రితం వేసిన బోరు దాన్ని పైపులు లేకుండా భూస్థాపితం చేయడం జరిగిందిని దీనికి సంబంధించి పంచాయతీ సెక్రెటరీ హరికి పలుసార్లు అర్జీల ద్వారా తెలియజేసిన ఆయన స్పందించడం లేదని ఎంపీడీవో కుల్లాయి స్వామికి తెలియజేశారు. అలాగే ఎస్సీ కాలనీ యందు కరెంట్ ట్రాన్స్ఫర్ అమర్చాలని ప్రభుత్వం మంజూరు చేసిన ఎక్కడకొ ఎత్తిచ్చి ఇక్కడ ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఎక్కువ కావడం జరుగుతున్నదిని ఎంపీడీవో కుల్లాయి స్వామికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు. జె.విజయ్, ఉపాధ్యక్షులు ఎం.రాము, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, ఆర్డిటి టీచర్ రమణ, రాజు, లక్ష్మన్న పార్క్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేసినా,ప్రోత్సహించిన నేరం

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన




సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన

**శింగనమల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని మినీ అంగన్‌వాడీ సెంటర్‌లో బాల్య వివాహాల వందరోజుల జాతీయ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత వివాహాలు చేయాలని, నిర్దేశిత వయస్సు లోపలే వివాహాలు జరిపితే సంబంధిత అధికారులు, వివాహం చేసిన వారికి ప్రోత్సహించిన వారికి వివాహానికి హాజరైన వారు కూడా శిక్షార్హులు అని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే చైల్డ్ వెల్ఫేర్ నెంబర్ 1098కు లేదా హెల్ప్‌లైన్ నెంబర్ 100కు ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బి.సరస్వతి, తల్లిదండ్రులు జయలక్ష్మి, ధనలక్ష్మి, భారతి, అక్కమ్మ, పెద్దక్క, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్
- రూరల్ క్రికెట్ లీగ్ బాలురు విజేతలుగా తాడిపత్రి, బాలికల విజేతలు బాలికల జట్టు



విన్నర్స్‌కు బహుమతి అందిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి చేరాలని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా ఆర్డిటి, ఏడిసిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ క్రికెట్ లీగ్ శనివారం ముగిసింది. బాలుర విభాగంలో తాడిపత్రి, బాలికల విభాగంలో హిందూపురం జట్లు విజేతలుగా నిలిచారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లకు సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలతోపాటు రన్నర్స్ జట్లకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్డిటి, ఏడిసిఏలు క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలను అందిస్తున్నాయని కొనియాడారు. క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఈ లీగ్ మ్యాచ్‌లు ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్డిటి మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ.. గ్రామీణ క్రికెట్ టోర్నీని ఆర్డిటి 2000 సంవత్సరంలో ప్రారంభించిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని ప్రోత్సహించి అనేక మంది క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ టోర్నీలో బాలుర విభాగంలో ఏఎస్‌వి రాప్తాడు రన్నర్స్‌గా, బాలికల విభాగంలో ధర్మవరం జట్టు రన్నర్స్‌గా నిలిచారు. బాలికల విభాగంలో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా హిందూపురం జట్టు క్రీడాకారిని కార్తిక, ఉత్తమ బౌలర్‌గా, ధర్మవరం జట్టుకు చెందిన తనూజలు, బెస్ట్ ఫీల్డర్ బృందా నిలిచారు. కార్యక్రమంలో ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, కోచ్‌లు రవి, ఉమర్, సల్మాన్, జయభార్గవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి

- ఎంపీడీఓ తేజోష్ణ



స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**పామిడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంపీడీఓ తేజోష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమంలో బాగంగా జీరో వేస్ట్ లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్ థీమ్‌పై అవగాహన కల్పించిన అనంతరం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ తేజోష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని ఈక్రమంలో స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పొడి వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన స్వచ్ఛ రథం ద్వార పొడి చెత్తను సేకరిస్తూ నిత్యవసర సరుకును అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఇకపై బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయకూడదని సూచిస్తూ పూర్వం వస్తువుల మార్పిడి విధానాన్ని ప్రేరణగా తీసుకుని గ్రామస్థులు తమ గృహాల్లోనే చెత్తను తడి పొడిగా వేరు వేరు చేసి ఇవ్వటాన్ని అలవాటు చేసుకునేలా ప్రోత్సహించటమే ముఖ్యఉద్దేశ్యం అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, టిడిపి, జనసేనపార్టీ బిజేపి అద్యక్షులు బొమ్మా మోహన్, ధనుంజయ, అంజినాయక్, కుమారస్వామి, గ్రామపంచాయతీ, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్తసేవాసంఘంనియోజకవర్గ అధ్యక్షులుగా కే శ్రీనివాసులు

ప్రధాన కార్యదర్శిగా టి.శంకరయ్య



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సంఘ సభ్యులు.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం బెస్త సేవా సంఘం అధ్యక్షులుగా అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీకి చెందిన కే శ్రీనివాసులను, ప్రధాన కార్యదర్శిగా రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన టి శంకరయ్యను అదేవిధంగా మిగతా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ తెలిపారు.బెస్త సేవా సన్ఘం రాప్తాడు నియోజకవర్గం కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాప్తాడు నియోజకవర్గం గ్రామాల నుంచి బెస్త కులస్తులు హాజరైయ్యారు. కమిటీలు గత మూడుసంవత్సరములలో నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమాల పై చర్చించడం జరిగిందన్నారు.ఆ తరువాత నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఈ నూతన కమిటీలో గౌరవాధ్యక్షులుగా, బి.శివశంకర్. ఎస్కేయు.బి.తిమ్మరాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు: కె. శ్రీనివాసులు. ప్రధాన కార్యదర్శులుగా టీ శంకరయ్య,సిండికేట్ నగర్. ట్రెజరర్ గా కె.గాయత్రీ దేవి.ఉపాధ్యక్షులు:బెస్త ఓబిలేసు,పేరూరు.బి.శ్రీరాములు, చంద్రబాబు కొట్టాలు, బెస్త చంద్రశేఖర్, కళ్యాణదుర్గం రోడ్డు.బి .వెంకటేష్, ఆదర్శనగర్. కార్యదర్శులుగా బి.రామాంజనేయులు, కళ్యాణదుర్గం రోడ్డు. బి .రవికుమార్, కళ్యాణ్ దుర్గం రోడ్డు. బి .వెంకట్ నారాయణ, ఆదర్శనగర్, బి.రామలక్ష్మి, ఆదర్శనగర్, బి.అశ్విని, ఆదర్శనగర్, బి.నాగమణి, ఆదర్శనగర్ సమావేశంలో గతంలో రాప్తాడు నియోజకవర్గ నుండి ప్రాతినిత్యం ఉన్న జిల్లా కమిటీ సభ్యులను చేర్పులు మార్పులుసి,నూతనంగా 5 మందిని జిల్లా కమిటీగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.సభ్యత్వం జిల్లా మహాసభ లోపల పూర్తి చేయాలని, రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న బెస్త కుటుంబాలన్నింటిని ప్రత్యక్షంగా కలవాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు కేవిరమణ, ఉపాధ్యక్షులు,గంగప్ప,ట్రెజరర్ నాగేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ లను సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు సమర శంఖం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మేనిఫెస్టోలో పలు హామీలు ఇవ్వడం జరిగిందని ఎస్‌టియు నేతలు పేర్కొన్నారు. శనివారం ఎస్‌టియు నేతలు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 2 సం.లు గడుస్తున్నప్పటికీ నిరాశే ఎదురవుతోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో ఉన్న ఈ ఆందోళనలను, అసంతృప్తిని తెలియజేయుట కొరకు సమస్యల సాధనకై ఎస్‌టియు దసరా వారి పోరాటంలో భాగంగా ఈనెల 25న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద సమర శంఖం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు.

## రాజీవ్ కాలనీ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలి

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21ప్రభాతవార్త:**



రాజీవ్ కాలనీ పంచాయతీ నేషనల్ పార్క్ సమీపంలో తడి పొడి చెత్తను సేకరిస్తున్న కార్మికులు

అనంత రూరల్ మండలం రాజీవ్ కాలనీ గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి, అదేవిధంగా పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ మహమ్మారిని నిర్మూలించడంలోప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ లేని సమాజ నిర్మాణంలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రామ సర్పంచ్ ఆశాబీ, పంచాయతీ అభివృద్ధి అధికారి రాఘవేంద్ర పేర్కొన్నారు. శనివారం రాజీవ్ కాలనీ గ్రామపంచాయతీ లోని నేషనల్ పార్క్ సమీపంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులు తడి పొడి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు పరిశీలించి తడి పొడి చెత్తను వేరు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దటానికి గ్రామ ప్రజలందరూ కార్మికులకు తడి పొడి చెత్తను వేరుచేసిఅందించిసహకరించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి కూడా ప్రమాదంగా మారిందని, ప్రజల అనారోగ్యానికి కారణం అవుతోందని, చివరకు ప్లాస్టిక్ తిన్న పశుసంపద కూడా తరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి ప్రమాధికారిగా మారిన ప్లాస్టిక్,నిర్మూలించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు వెళ్లాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు . ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ బాధ్యతగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సహాయం



పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్డాక్టర్. ఎస్.నిర్మలమురళి చేతులమీదుగా పేద కుటుంబానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిత్యవసర సరుకులు సహాయం అందించారు. బళ్లారి ప్రాంతానికి చెందిన శర్మస్ వలి భార్య యాస్మిన్ దంపతులు. వీరు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీఆసుపత్రిలో రెండు నెలలుగా చికిత్స పొందుతూడిశ్చార్జ్అయ్యారు. వీరికి 8 నెలల చిన్నారి ఉంది. కూలీపనులుకూడాచేసుకోలేని పరిస్థితిలో ఈ కుటుంబం ఉంది. శర్మస్ వలికి కుడికాలు లేదు, అనారోగ్యం కారణంగా ఎడమ కాలుక ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీరి పరిస్థితిని గమనించి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శనివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 34 రకాల నిత్యవసరవస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్టు అలాగే వెయ్యి రూపాయల నగదును నిర్మలమురళి అందించారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఎన్నో పేద కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని, వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలోనూ ఆపదలోనూ ఉన్న పేదలకు సహాయం చేయాలన్నారు. మనం చేసే సహాయం పేదవారికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడినప్పుడే మన జీవితానికి సార్థకత ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూతెలుసుకోవాలన్నారు. దేవుడి దయతో మరింత మంది పేదలకు సహాయం చేయటానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని కక్కలపల్లికి మార్పు

- ఏడిఏ జీఎం అల్తాఫ్ అలీ ఖాన్.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



అల్తాఫ్ అలీ ఖాన్

అనంత డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీలో గల రైతు సేవా కేంద్రానికి మార్చడం జరిగిందని ఏ డి ఏ జీఎం అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయం శిథిలావస్థకు చేరుకొని పై కప్పు నుంచి పెచ్చు ఉడిపడుతూండ ముతో ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారికి తెలిపి ఈ కార్యాలయంను అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీలో గల రైతు సేవా కేంద్రం నకు మార్చడం జరిగిందని, ఈ విషయాన్ని డివిజన్ పరిధిలోని ప్రజలు రైతులు, సంబంధిత అధికారులు గమనించాలరాని అదేవిధంగా డివిజన్ పరిధిలోని మూడు మండలాలుగార్లదిన్న,కూడేరు,ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయాలు కూడా శిథిలావస్థకు చేరుకోవడముతో వాటిని కూడా రైతు సేవాకేంద్రాల్లోనిర్వహించున్నామని ఆయన తెలిపారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో రంగనాథస్వామి

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన రంగనాథస్వామి శనివారం ప్రత్యేక పష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయస్వామి, షిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన రంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**రాప్తాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**

రాప్తాడు ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్ అంజలీదేవి తెలిపారు. ఈ నెల 23 నుంచి ఫిబ్రవరి 31 వరకు అర్హులైనవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ తీసుకోవాలని సూచించారు. ఒక పాస్పోర్టు సైజ్ ఫొటో, ఓసీ విద్యార్థులకు రూ.200, బీసీ, ఎస్టీ, ఎస్సీ, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 ఫీజును నిర్ణయించారు. సదరం సర్టిఫికెట్ అవసరమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మెరిట్ మార్కుల ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నారు. ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లను 9 ఏప్రిల్ 2026 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆరో తరగతి విద్యార్థులకు ఎప్రిల్ 1 ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎప్రిల్ 19న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

